రోడ్లపై కాదు



**ఆధారాలతో ఈసీ వద్దకు వెళ్లండి: ఈటల రాజేందర్**

ఢిల్లీలో ఇండియా కూటమి నిరసనలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందన

ఆందోళనలతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వ్యాఖ్య

ఆధారాలుంటే ఎన్నికల సంఘాన్ని కలవాలని ప్రతిపక్షాలకు సూచన

- వార్త 2లో

యువ వెలుగు

PRGI: TGTEL/26/A6429

E- Paper, www.yuvavelugu.com

తెలుగు దిన పత్రిక

యువ వెలుగు తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

PRESS

మండలం | నియోజకవర్గం | జిల్లా వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602

సంపుటి : 01 సంచిక : 40 | ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : పి. మహేష్ గౌడ్ | మంగళవారం 13-10-2026 | పేజీలు : 4 ధర :- 02/-

# అందుకే జగన్ ఓడిపోయారు

## కూటమిపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి హాట్ కామెంట్స్



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : 2024 ఏపీ ఎన్నికల్లో వైసీపీ ఓటమిపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నారని, ఆయన వల్లే బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించిన ఆయన ఏపీలో ఏం జరిగిందో చూడండి అంటూ అనుమానాలు రేకెత్తించేలా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్ ఎందుకు ఓడిపోయారు? టీడీపీ, జనసేన, బీజేపీ చేతుల కలపడం వల్లే కదా? అంటూ కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో ఏపీ ఎన్నికలపై మరోసారి వాడివేడి చర్చకు కోమటిరెడ్డి తెర తీశారని అంటున్నారు.

స్థానిక ఎన్నికల వేళ కోమటిరెడ్డి కలకలం సీఈసీ టార్గెట్ గా కాంగ్రెస్ ఆందోళనలు చేస్తుండగా, రెండేళ్ల క్రితం నాటి ఎన్నికలలో కూడా అక్రమాలు జరిగియాన్న అభిప్రాయం కలిగేలా కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. సీఈసీ జ్ఞానేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్ ప్రక్రియ నిర్వహించి భారీగా ఓట్లు తొలగించారని కోమటిరెడ్డి ఆరోపించారు. పశ్చిమబెంగాల్ లో మూడు సార్లు పనిచేసిన ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ నియోజకవర్గంలో 40 వేల ఓట్లు తొలగించి 4 వేల ఓట్లతో ఓడించారని, అదేవిధంగా తమిళనాడులో మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గంలో 70 వేల ఓట్లు తొలగించి ఆయనను ఓడించారని ఆరోపించారు. ఈ క్రమంలోనే 2024లో ఏపీలో కూడా ఇలానే జరిగిందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించడాన్ని వైసీపీ శ్రేణులు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అవడానికి రెండు రోజుల ముందు ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి.

2024లో సీఈసీ రాజీవ్ కుమార్ సీఈసీ జ్ఞానేష్ కుమార్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించిన కోమటిరెడ్డి వ్యాఖ్యలను రాజకీయంలో భాగంగా చూస్తున్నప్పటికీ ఆయన 2024లో ప్రధాన ఎన్నికల కమిషనర్ కాదన్న విషయాన్ని విస్మరించడంపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. 2024లో ప్రధాన ఎన్నికల కమిషనర్ గా రాజీవ్ కుమార్ పనిచేశారని గుర్తు చేస్తున్నారు. విమర్శలు, ఆరోపణలు చేసే ముందు కోటమిరెడ్డి వంటి సీనియర్ నాయకులు వాస్తవాలు సరి చూసుకోవాలని టీడీపీ వర్గాలు మండిపడుతున్నాయి. 2025లో సీఈసీగా జ్ఞానేష్ కుమార్ బాధ్యతలు చేపట్టారని,

# ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు



**కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్**

- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు

**హైదరాబాద్, యువ వెలుగు, సెప్టెంబర్ 12** : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లను ⏭ తరువాయి 2లో..

# భారత్-విండీస్ టీ20: ఉప్పల్ స్టేడియానికి 2200 మంది పోలీసులతో భారీ భద్రత




**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో అంతర్జాతీయ మ్యాచ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 14న రాత్రి 7 గంటలకు భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్ కోసం మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ బందోబస్తు కోసం ఏకంగా 2,200 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టేడియం లోపల, వెలుపల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేయనున్నారు. వీరితో పాటు షీ టీమ్స్, బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (SOT) వంటి ప్రత్యేక బృందాలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. స్టేడియంలో ఇప్పటికే ఉన్న 408 సీసీటీవీ కెమెరాలతో పాటు, పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా కూడా నిఘా పెట్టనున్నారు. ప్రతి కదలికను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించనున్నారు. మ్యాచ్‌కు వచ్చే ప్రేక్షకులు, మహిళలు, పిల్లల భద్రతకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఆటగాళ్ల భద్రత విషయంలోనూ ప్రత్యేక ⏭ తరువాయి 2లో..

# రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

## టెండర్లలో భారీ అవకతవకలంటూఆరోపణ!



**హైదరాబాద్, యువ వెలుగు, సెప్టెంబర్ 12** : తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) ఆధ్వర్యంలో చేపట్టిన రూ.3,296 కోట్ల రేడియల్ రోడ్-2 నిర్మాణ టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తమ సొంత ప్రభుత్వంలోనే ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరమని ఆయన అన్నారు. మూడు ప్యాకేజీలకు గానూ ఇతర సంస్థల కన్నా రూ.600 కోట్లు తక్కువకు తమ కంపెనీ బిడ్లు దాఖలు చేసినప్పటికీ, ఉద్దేశపూర్వకంగా నిబంధనలు పెట్టి తమను పక్కనపెట్టారని ఆరోపించారు. స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండే శాఖలోనే ఈ దోపిడీ జరగడం దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. టెండర్లలో పాల్గొనవద్దని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తనకు ఫోన్లు వచ్చాయని, అయినా తాము పోటీలో నిలిచామని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ⏭ తరువాయి 2లో..

# ఉక్రెయిన్ యుద్ధంలో తెలంగాణ వాసి మృతి

## కుటుంబానికి అండగా రేవంత్ సర్కారు



- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో జగిత్యాల వాసి సుదర్శన్ గౌడ్ మృతి
- మృతుడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం రేవంత్
- ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన బాధితుడు
- మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు అధికారులకు ఆదేశాలు

**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ వాసి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. జగిత్యాల జిల్లా, హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృతిచెందగా, అతడి కుటుంబానికి రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. వివరాల్లోకి వెళితే, సుదర్శన్ గౌడ్ ఉపాధి కోసం నాలుగు నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లాడు. అక్కడ జరుగుతున్న యుద్ధంలో భాగంగా క్షిపణులు, డ్రోన్ దాడుల కారణంగా అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సుదర్శన్ గౌడ్ భార్య విజ్ఞప్తి మేరకు, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి ⏭ తరువాయి 2లో..

# ఆర్టీసీ-మెట్రో పాస్ చార్జీలపై సమీక్ష

- త్వరలో కొత్త ధరలు ప్రకటిస్తామన్న మంత్రి పొన్నం
- ధరలు భారంగా ఉన్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి ⏭ తరువాయి 2లో..

# పొన్నం ప్రభాకర్ సవాల్‌కు రాంచందర్‌రావు స్పందన



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో పేర్ల తొలగింపు అంశంపై ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సవాల్ విసిరారు. ఓటర్ల జాబితాల సవరణపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఓట్ల తొలగింపుపై రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "రాంచందర్ రావు తేదీ, సమయం ప్రకటిస్తే.. ఓటు హక్కు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా ఆయన ముందుకే తీసుకొస్తాను" అని పొన్నం స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో పొరపాట్లు జరిగితే సరిదిద్దాల్సింది పోయి, బీజేపీ నేతలు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం సవాల్‌పై స్పందించిన రాంచందర్ రావు... ఓట్లు తొలగించబడినట్టు చెబుతున్న ఒక 10 మందిని ఎన్నికల సంఘం కార్యాలయానికి తీసుకురావాలని ప్రతి సవాల్ విసిరారు. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం నుంచి ⏭ తరువాయి 2లో..



# 'NO' అని రిప్లై ఇచ్చినందుకే ఒకరి బ్యాంక్ ఖాతా నిలువునా ఖాళీ అయిపోయింది!: సజ్జనార్

- వాట్సాప్‌లో 'NO' అని రిప్లై ఇస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ
- ఇది సైబర్ నేరగాళ్ల సరికొత్త ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్
- ఓటీపీ, లింకులు లేకుండానే జరుగుతున్న మోసం
- గుర్తుతెలియని నంబర్లను బ్లాక్ చేయాలని సూచించిన సజ్జనార్
- మోసపోతే 1930కి కాల్ చేయాలని విజ్ఞప్తి !

**హైదరాబాద్, యువ వెలుగు, సెప్టెంబర్ 12** : ఓటీపీ చెప్పాల్సిన పనిలేదు, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయక్కర్లేదు.. కేవలం 'చీఉ' అని రెండక్షరాల సమాధానం ఇస్తే చాలు.. మీ బ్యాంక్ ఖాతాలోని సొమ్ము క్షణాల్లో మాయం! సాంకేతికతను వాడుకుని సైబర్ నేరగాళ్లు పన్నిన ఈ సరికొత్త పన్నాగం ఇప్పుడు పెను సవాలుగా మారింది. 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్'గా పిలుస్తున్న ఈ ప్రమాదకరమైన ⏭ తరువాయి 2లో..

# ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి
- కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

**హైదరాబాద్, యువ వెలుగు, సెప్టెంబర్ 12** : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు ⏭ తరువాయి 2లో..

## చదువుకున్న వాళ్లు ఓటేయకపోతే అనర్హులే అందలమెక్కుతారు: దాసోజు శ్రవణ్

(మొదటి పేజీ తరువాయి)

గ్రాడ్యుయేట్ ఓట్లు మాత్రమే నమోదు కావడం విచారకరమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఫారం 18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ నాయకత్వంలో దాదాపు 20 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించామని శ్రవణ్ తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నెరవేర్చడంలో విఫలమైందని, హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు.

## భారత్-విండీస్ టీ20: ఉప్పల్ స్టేడియానికి 2200 మంది పోలీసులతో భారీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ.. మ్యాచ్ సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. "మీ భద్రత మా బాధ్యత - మీ సహకారం మా బలం" అని ఆమె పేర్కొంటూ, ప్రేక్షకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ-మెట్రో పాస్ చార్జీలపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్‌కు రూ. 400 (మెట్రోకు రూ. 300, ఆర్టీసీకి రూ. 100), నెలవారీ పాస్‌కు రూ. 8,500 (మెట్రోకు రూ. 7,000, ఆర్టీసీకి రూ. 1,500) చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ ధరల నిర్ణయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన సూచన మేరకు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చార్జీలను పునఃపరిశీలించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడమేనని, ప్రజలపై అదనపు భారం మోపడం తమ లక్ష్యం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై అందరికీ అందుబాటులో ఉండేలా ధరలపై సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణికులకు మేలు చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## పొన్నం ప్రభాకర్ సవాల్‌కు రాంచందర్‌రావు స్పందన

(మొదటి పేజీ తరువాయి)

వైదొలగగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి ఫసల్ బీమా యోజనలో చేరాలని ఈ ఏడాది మార్చిలోనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మొత్తంమీద, ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## ఉక్రెయిన్ యుద్ధంలో తెలంగాణ వాసి మృతి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం, ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, సీఎం సహాయ నిధి (జవీ=ఖీ) నుంచి ఈ మొత్తాన్ని విడుదల చేసేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, సుదర్శన్ గౌడ్ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## అందుకే జగన్ ఓడిపోయారు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ఎన్నికలతో ఆయనకు ఏం సంబంధమో మంత్రి కోమటిరెడ్డి చెప్పాలని టీడీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. వైసీపీకి నైతిక బలం 2024 ఎన్నికల్లో ఈవీఎంల కారణంగానే తాము ఓడిపోయామని ఇన్నాళ్లు చెబుతున్న వైసీపీకి తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలతో మరింత నైతిక బలం లభించినట్లైందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక ఎన్నికలలో ఈ వ్యాఖ్యలను ఆ పార్టీ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకునే ప్రయత్నం చేయొచ్చని అంటున్నారు. దీనివల్ల ఇప్పటికిప్పుడు వైసీపీకి లాభం దక్కక పోయినప్పటికీ, భవిష్యత్తులో సీఈసీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఫలితాల బట్టి వైసీపీకి లాభనష్టాలు ఉంటాయని అంటున్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ? నిరుద్యోగులను నిట్టనిలువునా ముంచిన కాంగ్రెస్ పాలన
- కాంగ్రెస్ పాలనకు పట్టభద్రులే బుద్ధి చెప్పాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి
- మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం, యువ వెలుగు, అక్టోబర్ 12 :** రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో నడిగూడెం మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టభద్రుల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం ప్రతి గ్రామంలో సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యలపై ప్రజల్లో చర్చ జరగాలని బొల్లం మల్లయ్య యాదవ్ గారు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే సాధారణ ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు బాధ్యత గా సమష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా జోగులాంబ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



**అలంపూర్, యువ వెలుగు, అక్టోబర్ 12 :** శ్రీ జోగులాంబ అమ్మవారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు -2026 రెండో రోజు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథా గానం నిర్వహించారు. హరికథకులు రవిప్రసాదరాజు హరికథను వినిపించగా.. శ్రీహరి గాత్ర సహకారం అందించారు. వై.రమణ తబలా, ఎం.బలస్వామి కీబోర్డుపై తమ ప్రతిభను చాటారు.

అమ్మవారికి నిర్వహించిన త్రిశతి అర్చనలో కర్నూలుకు చెందిన స్వర్ణగౌరి గ్రూప్ మహిళలు 150 మంది పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి మంగళ్యాలను సమర్పించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న హీరో శ్రీ విష్ణు**

ప్రముఖ సినీ నటుడు శ్రీ విష్ణు అలంపూర్ ఆలయాలను సందర్శించి స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తుల రాక కొనసాగుతోంది. ఈ మేరకు ఆలయ ఈఓ దీప్తి వివరాలు వెల్లడించారు.

## పడకల్ నుంచి తలకొండపల్లి వరకు పాదయాత్ర చేపట్టిన గ్రామస్థులు



**పడకల్, యువ వెలుగు, అక్టోబర్ 12 :** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో నెలకొన్న కరెంట్ సమస్యలు, పశువుల వధను అరికట్టడం, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థులు పడకల్ నుంచి తలకొండపల్లి వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం తలకొండపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన కమిటీ (MSP) ఏర్పాటు



**జనగాం, యువ వెలుగు, అక్టోబర్ 12 :** జనగాం జిల్లా లింగాలఘనపూర్ మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ నూతన కమిటీని (MSP) అత్యంత ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నూతన కమిటీ బాధ్యతల వివరాలు: గండి కరుణాకర్ మాదిగ లింగాలఘనపూర్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అధికార ప్రతినిధిగా చిటకోడూరు వినయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గుగ్గిళ్ళ రాజు మాదిగ, ఉపాధ్యక్షుడిగా రాపాక రఘుపతి మాదిగ, కార్యదర్శిగా చింతల చంద్రమౌళి మాదిగ, కోశాధికారిగా కడారి సుమంత్ మాదిగ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం జిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ, మరియు జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్ మాదిగ, బొట్ల మహేష్ మాదిగ గండి యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

## రేవంత్ సర్కారుపై రాజగోపాల్ రెడ్డి ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు. తమ కంపెనీని అనర్హులుగా ప్రకటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, న్యాయపరంగా సుప్రీంకోర్టు వరకు పోరాడతానని హెచ్చరించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలనే ఇది గుర్తు చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు ఎవరు చేసినా తప్పేనని, రేవంత్ రెడ్డి చేసినా తాను వ్యతిరేకిస్తానని పేర్కొన్నారు. ఇలాంటి దోపిడీ జరుగుతుంటే ఢిల్లీలో పార్టీ నిర్వహించే నిరసనలో ఎలా పాల్గొంటానని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లోనే ఉంటూ ఇటువంటి అవినీతిపై పోరాటం కొనసాగిస్తానని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## బహుజన బతుకమ్మను ఊరువాడలను ఏకం చేస్తూ జరుపుకుందాం



**దేవరుప్పుల , యువ వెలుగు, అక్టోబర్ 12 :** అక్టోబర్ 8 నుండి 18 వరకు ఊరూరా వాడవాడంత ఉద్యమంగా జరుపుకుందాం దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామంలో అక్టోబర్ 13 ఈ కార్యక్రమం తండోపతండాలుగా ప్రజలు అందరూ కలిసి రావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వానించువారు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక పాలకుర్తి నియోజకవర్గం వర్గ కన్వీనర్ పులిగిల్ల యాకయ్య మరియు ధర్మపురం సర్పంచ్ దౌపాటి అశ్విని రవి ముఖ్య అతిథిగా ప్రజా కవి గాయని పాటల తోట మాటల అగ్గి బరాటా అరుణోదయ బహుజన బతుకమ్మ కామ్రేడ్ విమలక్క.

## కార్పొరేట్ సెలూన్లకు వ్యతిరేకంగా నాయి బ్రాహ్మణుల నిరసన ర్యాలీ




**సామనగర్ , యువ వెలుగు, అక్టోబర్ 12 :** సామనగర్ నాయి బ్రాహ్మణ సంఘం కార్యాలయం నుంచి హస్తినాపురం వరకు కార్పొరేట్ సెలూన్లకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని, మన సంప్రదాయ వృత్తిని కాపాడుకోవాలని, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు న్యాయం చేయాలని, కార్పొరేట్ సెలూన్ల దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలని నినాదాలు చేశారు.

***మన వృత్తి మన హక్కు - మన హక్కుల పరిరక్షణే మన లక్ష్యం!***
***నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి!***
***కార్పొరేట్ సెలూన్ల దౌర్జన్యాలు నశించాలి!***
***నాయి బ్రాహ్మణుల ఐక్యత వర్ధిల్లాలి!***

## ఆధారాలతో ఈసీ వద్దకు వెళ్లండి: ఈటల రాజేందర్

**హైదరాబాద్, యువ వెలుగు :** ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఈ ఆందోళనల వల్ల రాజధాని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతిపక్ష నేతలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఈటల... ప్రతిపక్షాల తీరుపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేసేవారు, అందుకు సంబంధించిన ఆధారాలతో ఎన్నికల సంఘాన్ని సంప్రదించాలని ఈటల సూచించారు. "ఎన్నికల సంఘం నుంచి అపాయింట్‌మెంట్ తీసుకుని, మీ వద్ద ఉన్న ఆధారాలను సమర్పించండి. అంతేగానీ, ఇలా రోడ్లెక్కి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు" అని ఆయన అన్నారు. గతంలో బీహార్‌లో 'ఓట్ల దొంగతనం' జరిగిందని ఇలాగే ఆరోపించారని, కానీ దాని ఫలితం ఏమైందో గుర్తుచేసుకోవాలని అన్నారు. బీహార్ ఎన్నికల నుంచి ఇండియా కూటమి గుణపాఠం నేర్చుకోవాలని ఈటల హితవు పలికారు.

ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోరాడటం నేర్చుకోవాలని ఆయన సూచించారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ - మార్చ్ ఫర్ డెమొక్రసీ' పేరుతో ఇండియా కూటమి సుప్రీంకోర్టుకు పాదయాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో పాటు, కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేశారు.

# ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడు కుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరు ద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొ న్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతి పదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతు దారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సం గ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.



ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని సిఎస్ఆర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మరియు నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ లక్ష్యం

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్, సిజెపి ఆందోళనలు సరికాదు

## నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించవద్దా...?

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, యువ వెలుగు, అక్టోబర్ 12** : కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ ఏకైక లక్ష్యమనిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ , సిజెపి ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం బిజెపి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే 'ఎస్ ఐ ఆర్' ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సర్ పై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష్యంగా వ్యవహారాలు చేస్తున్న కాంగ్రెస్ , సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించవద్ద అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని , భారత ఎన్నికల సంఘం గతంలో 1952, 1957, 1961, 1965-66, 1983-84, 1987-89, 1992-95 2002-2004 లలో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత 2025 మరియు 2026 లలో దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్ " సర్వేను చేపట్టిందన్నారు.. అయితేప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయం చేయాలని చూస్తున్నా యని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బిజెపి ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఓట్ చోరీ తోనే గెలిచి 50 ఏళ్లు దేశాన్ని పాలించిందా..? అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజేపీలు ఈ విషయంలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఓదెలు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ మధుకర్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సేవలో సర్పంచ్ పార్వతీ రమేష్ యాదవ్



**మాడుగులపల్లి, యువ వెలుగు, అక్టోబర్ 12** : మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించు కున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచ్ నన్నేబోయిన పార్వతీ రమేష్ అమ్మవారి పూజల్లో పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# రజిత కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన వనదుర్గ అమ్మవారు

## తొలిరోజు 60 లీటర్ల పాలతో అమ్మవారికి అభిషేకం





**మేళ్లచెరువు, యువ వెలుగు, అక్టోబర్ 12** : మేళ్లచెరువువనదుర్గ అమ్మవారి దేవస్థానంలో 28వ దసరా ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షాధారణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం వనదుర్గ అమ్మవారికి 60 లీటర్ల పాలతో విశేష అభిషేకం నిర్వహించారు. రజిత కవచాలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి శక్తి పంచాయతన పూర్వకంగా చండీ, రాజశ్యామల, వనదుర్గ, ప్రత్యంగిర, శూలిని దుర్గ ప్రధాన దేవతా కలశస్థాపన, శ్రీచక్రార్చన, మంత్రపుష్పం, నీరాజనం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వేదమూర్తులు బ్రహ్మశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి, సీతాకుమారి, భానుకిరణ్ శర్మ, వీణ, సాయి శ్రీనివాస, వెంకటరామశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు కృషి చేయాలి

**సూర్యాపేట జిల్లా// తిరుమలగిరి, యువ వెలుగు, అక్టోబర్ 12** : జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం తిరుమలగిరిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ మీజ ఎన్నికల కో-ఆర్డినేటర్ హైందవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వంగరి సాయికుమార్ ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు గెలుపు కొరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం తిరుమలగిరి, తుంగతుర్తిలో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల నాయకులు గంట లక్ష్మణ్, మహిళా నాయకురాలు గంట వనజ, డి శ్రీనివాసు, రమేష్ నాయక్, నాగేష్, సతీష్, ప్రశాంత్, దీపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటుతోనే బీఆర్ఎస్ సత్తా చాటాలి

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**సూర్యాపేట జిల్లా/మునగాల, యువ వెలుగు, అక్టోబర్ 12** : ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని, ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించి గులాబీ జెండా ఎగరేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ఓం కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటర్ నమోదు అనేది మామూలు ప్రక్రియ కాదు ఇది మన ఆత్మగౌరవ పోరాటం. విద్యావంతులైన మనం ఓటు వేయకపోతే ప్రజాస్వామ్యం ఎలా బతుకుతుందని మల్లయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత అందరూ మోసపోయారని ఇచ్చిన హామీలు గాలికొదిలేసి రాబోయే ఎలక్షన్లలో డబ్బుతో ఎన్నికలలో గెలవాలని డబ్బు మోజులో పడ్డారని అన్నారు. ఆ మోసాన్ని తిప్పికొట్టాలంటే పట్టభద్రులంతా ఏకం కావాలి" అంటూ ఘాటుగా విమర్శించారు. కావున ఇప్పటి నుండే ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ఉన్న పట్టభద్రుడిని గుర్తించి ఉద్యోగైనా, నిరుద్యోగైనా, ప్రైవేటు ఉద్యోగైనా సరే.. ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మీదే పార్టీ కార్యకర్తలకు చూసిన చేశారు. కోదాడ నియోజకవర్గం నుండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు సీతారాములు నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్ మునగాల, తాడువాయి, ఆకుపాముల సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, రామిరెడ్డి, మునగాల గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, గడ్డం లింగయ్య, మాజీ మండల అధ్యక్షుడు కోదాటి ప్రదీప్, ప్రతాపరెడ్డి, ఎల్ని రామయ్య, బీఆర్ఎస్ సర్పంచులు వార్డ్ మెంబర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**సూర్యాపేట/నాగారం, యువ వెలుగు, అక్టోబర్ 12** : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సింధు హాస్పిటల్స్ వారు డాక్టర్ బండి పార్థసారథి నిర్వహణలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ వడ్డే వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా 124 మందికి పరీక్షలు నిర్వహించారు. అందులో ఈసీజీ 30 మందికి టుడిఈకో 18 మందికి పాప్ స్మియర్ ఇద్దరికీ మామ్మోగ్రామ్ ఒకరికి పరీక్షలు నిర్వహించి దానికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాతి నాగమ్మ వార్డు సభ్యులు వడ్డే మల్లమ్మ వడ్డే కిరణ్ ఆకుల మల్లేష్ నాతి రాజేశ్వరి నాతి శ్రీనివాస్ పిన్నమరెడ్డి ఆకుపరెడ్డి ఈదుల అన్నపూర్ణ గ్రామస్తులు మట్ట గజం అంజయ్య వడ్డే యాదగిరి ఈదుల రవిశంకర్ మట్టగజం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత గుడిబండ శ్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్యాపేట జిల్లా/ కోదాడ/ యువ వెలుగు, అక్టోబర్ 12** : గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని పాత గుడిబండ శ్మశాన వాటికకు వెళ్లే దారిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం సర్పంచ్ మందుల నాగయ్య శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారం, ఆశీస్సులతో గుడిబండ గ్రామంలో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, గ్రామ పెద్దలు ఇర్లా నరసింహారెడ్డి, కుక్కడపు సాయిదులు, వార్డు సభ్యులు సక్రు, దారా అఖిల, ఎరమల్ల రోజా, చుక్క సుహాసిని, కుక్కడపు ఖాజా, పులి అనిత, ఎరగాని నాగశేషు గౌడ్, రాజుల లింగయ్యలతో పాటు ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం, దారా ప్రేమ్ కుమార్, కాలితిరిపి పవన్, కాంట్రాక్టర్ నరేష్, కామాటి సూరయ్య, బాలేబైన తిరుమలి మరియు ఇతర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# మానసిక చైతన్య రథసారథి పోగు అశోక్‌కు 'టీచర్ ఎక్సలెన్సీ అవార్డు'




**కొడకండ్ల, యువ వెలుగు, అక్టోబర్ 12** : విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు ఒక వ్యక్తిత్వాన్ని మలచడం, ఒక జీవితానికి ధైర్యాన్ని నూరిపోయడం అక్షరాల వెలుగులు పంచుతూ, మానసిక వికాసంతో విద్యార్థుల జీవితాల్లో నవ చైతన్యాన్ని నింపుతున్న ఉపాధ్యాయుడు, సైకాలజిస్ట్ పోగు అశోక్ ను ప్రతిష్టాత్మక టీచర్ ఎక్సలెన్సీ అవార్డు వరించింది. కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన పోగు అశోక్ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తు, ఆయన, సమాజానికి మరియు విద్యారంగానికి చేస్తున్న అసమాన కృషికి గాను శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ గౌరవాన్ని ప్రకటించింది. హైదరాబాదులోని స్టేట్ మ్యూజియం మహావీర్ ఆడిటోరియం ప్రాంగణంలో ఆదివారం వర్ణరంజితంగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్-చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. ఉపాధ్యాయుడిగా తరగతి గది సరిహద్దులను దాటి, ఒక బాధ్యతాయుతమైన సైకాలజిస్ట్‌గా వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గడప గడపకూ విద్యార్థుల వద్దకు వెళ్లారు పోగు అశోక్. పరీక్షల భయం, మానసిక ఒత్తిళ్లతో సతమతమయ్యే వేలాది మంది విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రేరణాత్మక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అంతేకాకుండా, సామాజిక చైతన్యం, విద్యా రంగానికి సంబంధించిన లోతైన విశ్లేషణలతో దినపత్రికలలో వారు రాస్తున్న వ్యాసాలు నిత్యం సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. ఒకవైపు ఉపాధ్యాయుడిగా, మరోవైపు మానసిక విశ్లేషకుడిగా, ఇంకోవైపు సమాజహిత వ్యాసకర్తగా త్రివేణి సంగమంలా సాగుతున్న సేవలు విద్యా జగత్తుకు ఆదర్శంగా నిలిచాయి. ఈ సందర్భంగా అవార్డు పొందిన ఉపాధ్యాయుడు అశోకుని స్థానిక పద్మశాలి సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, స్థానిక ఉపాధ్యాయులు అభినందించారు.

# ఏపీఎల్‌లో చేరో ఆర్చర్స్ ఘన విజయం



**హైదరాబాద్, యువ వెలుగు, అక్టోబర్ 12** : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో చేరో ఆర్చర్స్ 6-0తో కాకతీయ నైట్స్‌ను ఓడించింది. పీపుల్స్ ప్లాజాలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ అతాను దాస్, డెన్మార్క్‌కు చెందిన వరల్డ్ నంబర్ వన్ కాంపౌండ్ ఆర్చర్ మథియాస్ ఫుల్లర్టన్, కేసీ కాఫ్‌హోల్డ్ కీలకంగా రాణించారు. ఆరు బాణాలతో 59 పాయింట్లు సాధించిన ఫుల్లర్టన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాకతీయ నైట్స్ తరఫున ఆస్ట్రియా కాంపౌండ్ స్టార్ నికో వీనర్ స్థానంలో బరిలోకి దిగిన శివశంకర్ ల్యాండ్‌కర్, వెన్నం జ్యోతి సురేఖ ఆకట్టుకున్నా జట్టును గెలిపించలేక పోయారు. తొలి సెట్‌లో 70కి 69 పాయింట్లు సాధించిన చేరో, రెండో సెట్‌లో అతాను దాస్ పర్ఫెక్ట్ ఎక్స్ రింగ్ పాయింట్‌తో 4-0 ఆధిక్యంలోకి వెళ్లింది. మూడో సెట్‌లో అతాను దాస్, కేసీ కాఫ్‌హోల్డ్ ఒత్తిడిలోనూ 10 పాయింట్ల బాణాలు సంధించి విజయాన్ని ఖాయం చేశారు. నాలుగు మ్యాచ్‌ల్లో మూడు విజయాలతో చేరో ఆర్చర్స్ ముందంజలో ఉండగా, కాకతీయ నైట్స్ రెండు విజయాలు, రెండు ఓటములు నమోదు చేసింది.

# అన్నారంలో ఏళ్లనాటి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

## ప్రజల కష్టాలను తీర్చిన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసుల ఘన సన్మానం

**సూర్యాపేట/ తుంగతుర్తి, యువ వెలుగు, అక్టోబర్ 12** : తుంగతుర్తి మండలం అన్నారం గ్రామానికి చెందిన కాలనీవాసులు గ్రామంలో ఏర్పడినప్పటి నుంచి ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపించి,కాలనీవాసుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డిని కాలనీవాసులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏళ్ల తరబడి డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కష్టాలను గుర్తించి,వారి సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్న సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అభినందనలకు అర్హులని కొనియాడారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపించడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మాటలకే పరిమితం కాకుండా,చేతలతో ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసుల్లో ఆనందం వెల్లివిరిసిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి,వాటి పరిష్కారానికి కృషి చేసినప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు,ప్రజల సంక్షేమానికి ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, ఏళ్లనాటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజల సమస్యకు పరిష్కారం చూపినప్పుడే నాయకత్వానికి నిజమైన సార్థకత లభిస్తుందని ఈ సన్మాన కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. "పుట్టినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం.. ప్రజల మనసు గెలిచిన అన్నారం సర్పంచ్ అని కానీ వాసులు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల సరిత,వార్డు సభ్యులు పరాల ఉమ, ఇరుగు లావణ్య బల్లం ప్రవీణ్, జానకమ్మ,మరికంటి శ్యాంప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్, తన్నీరు యాదగిరి, గుండగాని వెంకన్న, బింగి వెంకన్న, ఇరుగు శ్రీనివాస్, ఇసాకర్ అశోక్, పాలకుర్తి లచ్చయ్య, మల్లేష్, సతీష్, సుధాకర్, ఎలేజర్, మోష, అనిల్, నల్ల మాస నారాయణ, ఎన్టీఆర్, తదితరులు పాల్గొన్నారు.



# నీటి సరఫరాకు నాలుగు రోజులు అంతరాయం

### కార్యనిర్వాహక ఇంజనీర్ నరేష్



**నిజామాబాద్, యువ వెలుగు అక్టోబర్ 12 :** ప్రజాదర్బార్ ప్రతినిధి: మిషన్ భగీరథ నీటి సరఫలుకు నాలుగు రోజులు అంతరాయం కలుగతుంది అని ప్రజలు గమనించాలని మిషన్ భగీరథ (గ్రిడ్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలంలో 243 రోడ్డు వెడల్పు చేయడం వలన పైపులైను మార్చడం కొరకు (నగరం జీఅ నుండి మత్తకుండ వరకు ఉన్న రోడ్డు). ఈ నియోజకవర్గం లోని నిజమాబాద్ నీటి సరఫరాలో మిషన్ భగీరథ తేదీల్లో నిజామాబాద్ ఆవాసాలకు నెల 11, 12, 13, 14 రూరల్ మండలంలోని 18 అవసాలకు అంతరాయా ఏర్పడుతుంది అని ఆయన తెలిపారు.

# తాస్కానిగూడెంలో ఘనంగా శ్రీ వరమహాలక్ష్మి కాటన్ మిల్లు ప్రారంభం!

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**చండూరు, యువ వెలుగు, అక్టోబర్ 12 :** చండూరు మండలం తాస్కానిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరమహాలక్ష్మి కాటన్ మిల్లును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ మిల్లు అందుబాటులోకి రావడంతో స్థానిక పత్తి రైతులకు సమీపంలోనే పంట విక్రయించే అవకాశం కలగనుంది. పరిశ్రమ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, మేకల సాగర్‌రెడ్డి, లింగయ్య, పున్న సైదులుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ముత్తారంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం

### గ్రామ పరిశుభ్రతపై సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ప్రత్యేక దృష్టి



**ముత్తారం, యువ వెలుగు, అక్టోబర్ 12 :** ముత్తారం మండల కేంద్రంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ సూదాటి రవీందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది మురికి కాలువలను శుభ్రం చేయడంతో పాటు రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు.గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో చెత్త సేకరణ చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని సూచించారు.

# ప్రజావాణిలో రెవెన్యూ హౌసింగ్ ఒకటి చొప్పున అర్జీదారు దరఖాస్తు

### ప్రజావాణి సమస్యలు స్వాస్థమైన పరిష్కారం చేయాలని విన్నపాలు



**ఆమనగల్, యువ వెలుగు, అక్టోబర్ 12 :** ఆమనగల్ మండలంలో ప్రతి సోమవారం నాడు అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో ఉన్న ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశలో జిల్లా స్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్య పరిష్కారం కొరకు ప్రజాపాలన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది కానీ ప్రజలు వారి సమస్యలు ప్రథమంగా సమస్యలు పరిష్కారం కొరకు అర్జీలు చేయడం జరిగినదని కానీ అర్జీల పరిష్కారం స్వాస్తమైన పరిష్కారం చేయకపోవడంతో ప్రజలు అర్జీలు నామమాత్రంగా సంబంధాలు స్పెషల్ అధికారికి దరఖాస్తు ఇవ్వడం జరిగినదని కావున స్వస్తితంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు ఈరోజు ప్రజావాణిలో రెవెన్యూకు ఒక దరఖాస్తు. హౌసింగ్ కు ఒక దరఖాస్తు ఇవ్వడం జరిగినదని మండల స్పెషల్ అధికారి జయరాం విజయ్ తెలిపారు.

# మౌలిక వసతుల అభివృద్ధితో కాలనీల్లో మరింత మెరుగైన అభివృద్ధి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, యువ వెలుగు, అక్టోబర్ 12 :** జీడిమెట్ల ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ – 1లో దాదాపు 6.70 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న త్రాగునీటి సరఫరా పైప్ లైన్ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, జీడిమెట్ల డివిజన్ లోని అన్నీ బస్తీల్లో గత పన్నండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శివ ప్రసాద్, కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సంయుక్త సహాయ కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్, కోశాధికారి కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, విజయ్, కమిటీ సభ్యులు శివకుమార్, బాపి రెడ్డి, నాగేశ్వర్ రావు, కాశీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, సత్య రామ్, వినోద్ రెడ్డి, వెంక టేష్, ఎల్లా గౌడ్, కాలనీ వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

### పంట నష్టపరిహారం అందించాలి

### సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్

**కొడంగల్, యువ వెలుగు, అక్టోబర్ 12 :** వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కరువు పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు సాగునీరు, తాగునీరు, పశు గ్రాస సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం, సాగునీరు అందక పెట్టుబడులు నష్టపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. జిల్లాలో కరువు తీవ్రతను క్షేత్రస్థాయిలో అంచనా వేసి, బాధిత రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు ఎకరాకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు ఎకరాకు రూ.20 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి కొరత నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, పశువులకు మేత కొరత లేకుండా ఉచితంగా లేదా రాయితీపై పశుగ్రాసం సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుంచే కరువు ఉపశమన చర్యలు ప్రారంభించి, గ్రామాలవారీగా పంట నష్టం, తాగునీటి ఎద్దడి, పశుగ్రాస సమస్యలను గుర్తించి బాధితులకు సహాయం అందించాలని సూచించారు. కరువు కారణంగా ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతుల కోసం ఉపాధి హామీ పనులను విస్తరించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రబీ సాగు సాధ్యంకాని ప్రాంతాల్లో రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, నీరు అందుబాటులో ఉన్న బోరుబావుల వినియోగంలో రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువులు, బావులు, భూగర్భ జలాల లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుకు అవకాశం కల్పించాలని, కౌలుకు భూములు తీసుకొని సాగు చేసిన వాస్తవ సాగుదారులను గుర్తించి వారికి కూడా పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధర లభించని సందర్భాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, భూగర్భ జలాలు, తాగు, సాగునీటి లభ్యతపై సమగ్ర వివరాలు వెల్లడించాలని, నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో పరిశ్రమలకు సరఫరా చేస్తున్న నీటిని సమీక్షించి ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కరువు ప్రభావిత పేద కుటుంబాల ఆహార భద్రత కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని కోరారు.

జిల్లాలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని గంటి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా పరిధిలో పరిష్కరించగల సమస్యలపై వెంటనే చర్యలు చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదికలు పంపించాలని కలెక్టర్‌ను కోరారు. రైతులకు హామీలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా ఆర్థిక సహాయం అందించాలని, కరువు ప్రభావంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి కరువు బాధిత రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ , సుంకరి రాములు , చాకలి రవి , బాబు, సాయప్ప , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ రాద్ధాంతం.. రాజకీయ లబ్దే లక్ష్యం

### నకిలీ ఓట్లు, మరణించిన వారి ఓట్లు తొలగించవద్దా?

### బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి



**ఇల్లందకుంట, యువ వెలుగు, అక్టోబర్ 12 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి విమర్శించారు. ఎస్ఐఆర్‌పై అపోహలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆరోపించారు. బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించడం, నకిలీ ఓట్లను తొలగించడం, మరణించిన వారి పేర్లను సరిచేయడంతో పాటు అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదా? అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. ఎన్నికల సంఘం చేపట్టిన సవరణ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కొత్తదేమీ కాదని, గతంలోనూ వివిధ సందర్భాల్లో ఎన్నికల సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని గుర్తుచేశారు. 2025, 2026 సంవత్సరాల్లోనూ వివిధ దశల్లో ఈ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అవసరమని పేర్కొన్నారు.బీజేపీపై ఓటు చోరీ ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు తమ ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అపోహలు సృష్టించకుండా, వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎస్ఐఆర్ ప్రక్రియను వివాదాస్పదం చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, మండల ఉపాధ్యక్షులు తడిగొప్పుల రమేష్, చింతల ఐలయ్య, సీనియర్ నాయకులు ఇంగిలే ప్రభాకర్‌రావు, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్దునూరులో పలువురిని పరామర్శించిన సండ్ర వెంకట వీరయ్య

### ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా



**తల్లాడ, యువ వెలుగు, అక్టోబర్ 12 :** తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటించి అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు.

గ్రామానికి చెందిన ఇనపనూరి కమలమ్మకు గుండెకు సంబంధించిన స్టెంట్ వేయించగా, జార్జికి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఎర్రం మల్లారావు కుటుంబాన్ని కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మన్నె కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం మూడుసార్లు శస్త్రచికిత్స చేయించుకున్న నల్లబోతు శ్రీనివాస రావును, గుమ్మడి సాంబయ్య కుటుంబాన్ని, అడపాల పుల్లయ్య కుటుంబాన్ని, రంగాపురానికి చెందిన కొప్పూరి చిట్టెమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయా కుటుంబాల పరిస్థితులను తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అనంతరం తాళ్లూరి అప్పయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించారు.

**కష్టసుఖాల్లో ప్రజలకు అండగా ఉంటాం**

ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో పదవులు, రాజకీయాలకు అతీతంగా ప్రజలతో అనుబంధం ముఖ్యమని, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం మన బాధ్యత అని పేర్కొన్నట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆపదలో ఉన్నవారికి సాధ్యమైనంత సహాయం అందిస్తూ ప్రజల మధ్యే ఉంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, వనిగండ్ల వెంకటేశ్వర్లు, ఇనపనూరి అంబేద్కర్, ఇనపనూరి నాగేశ్వరరావు, కె.వి., టీఆర్ఎస్ గ్రామ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సానుకూల స్పందన

### - 11 కీలక అంశాలపై ఐఎన్‌టీయూసీ చర్చలు..

### - కార్మికుల హామీల అమలుకు ముందడుగు



**సత్తుపల్లి, యువ వెలుగు, అక్టోబర్ 12 :** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిం దని ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా. జి. సంజీవ రెడ్డి నాయ కత్వంలో, సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ ప్రభుత్వంతో, సింగరేణి యాజమాన్యంతో కార్మికుల సమస్యలపై కీలక చర్చలు జరిపినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరగా, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా 11 కీలక అంశాలను ప్రస్తావించినట్లు కోటేశ్వరరావు వివరించారు. సింగరేణి లాభాల వాటాను కార్మికుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియను ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డుల ద్వారా వైద్యపరమైన ప్రయోజనాలు త్వరగా అందించాలని, కార్మికులకు సొంత ఇళ్లు కల్పిస్తామన్న ఎన్నికల హామీని అమలు చేసి గృహ పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించాలని, అటెండెన్స్ నేమ్స్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు, విజిలెన్స్ కేసులను పరిశీలించి మానవీయ దృక్పథంతో పరిష్కరించాలని, కోవిడ్ సమయంలో విధుల నుంచి తొలగించబడిన కార్మికులకు మరో అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ భవిష్యత్తు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు గనులను కేటాయించాలని, టీజీ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. బొగ్గు ఉత్పత్తితో పాటు అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేసి సంస్థ ఆదాయాన్ని పెంచాలని, సంస్థ విస్తరణకు కొత్త అవకాశాలు కల్పించాలని చర్చల్లో ప్రతిపాదించినట్లు తెలిపారు. వివిధ గనుల్లో డ్రిల్ బిట్స్, భద్రతా సామగ్రి, విడిభాగాల కొరత లేకుండా అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచాలని, కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని కోరినట్లు చెప్పారు. సింగరేణి అధికారులకు సంబంధించిన పెండింగ్ పనితీరు ప్రోత్సాహక బహుమతి (పీఆర్‌పీ) చెల్లింపులను కూడా త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సంస్థ అభివృద్ధి, ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని కోటేశ్వరరావు తెలిపారు. కార్మికులకు న్యాయంగా అందాల్సిన ప్రయోజనాలను సాధించే వరకు ప్రభుత్వంతో, యాజమాన్యంతో చర్చలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, పిట్ సెక్రటరీలు సీతారామ రాజు, నగేష్, జగదీష్, ఇక్బాల్, కేడం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో డాక్టర్.రవి కుమార్ చేరిక



**కొత్తూరు, యువ వెలుగు, అక్టోబర్ 12 :** పాలమూరు యూనివర్సిటీ వేదికగా తీన్మార్ మల్లన్న సమక్షంలో వివిధ పార్టీల నాయకులు టీఆర్పీలో చేరారు. పాలమూరు యూనివర్సిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డా, రవి కుమార్ తదితరులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీలో చేరిన నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార ఉద్యమానికి, మల్లన్న చేస్తున్న బీసీ రాజ్యాధికార యాత్రకు సంఘీభావం ప్రకటించారు. బీసీల రాజకీయ హక్కులు, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం తమ ప్రాంతంలోని పలు స్థానిక సమస్యలను తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ రంగారెడ్డి ఇంచార్జి బి నరసయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ షాద్‌నగర్ ఉపాధ్యక్షులు మీదికేరి రాధాకృష్ణ, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు జగన్, గుల్ల శ్రీనివాసులు, గుల్ల హరిప్రసాద్, శంకర్‌తో పాటు పలువురు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Editor P. Mahesh Goud, Rachakonda printer's & publication's, Sri balaji printing press, H.No:-5-2-396, Venkateshwara colony, saheb nagar, Rangareddy, 500070
PRGI: TGTEL /26/A6429 office address : #5-4-183, Twin city towers complex, Abids, Hyd-500001, TG. yuvavelugu@gmail.com. Contact number : 9908 502 602